# సూర్య

నేటి దినపత్రిక

18వ వసంతంలోకి...

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

గురువారం 31 అక్టోబర్ 2024 పేజీలు 8







## ఉచిత ఇసుక విధానం అమలుకు పటిష్ట చర్యలు

5

## ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

5










## రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చెడుపై మంచి.. రాక్షులపై దేవతల విజయానికి ప్రతీక దీపావళి పండుగ. అలాంటి దీపావళి పండుగ రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. నూతన ఉత్తేజంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో అడుగులు వేయాలి. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి దైవ సహకారం ఉండాలి. దివ్వెల వెలుగులు ప్రతి వొక్కరి జీవితాల్లో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.

## వెలుగుల పండుగ దీపావళి



**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. నరకాసురుని ఏలుబడిలో ఇక్కట్ల పాలైనసమస్త ప్రజలు చీకటి పాలనకు స్వస్తి వాచకం పలికారు. అంధకారం తొలిగిపోయి.. ఎన్డీయే కూటమి అధికారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో వెన్నెల వెలుగు తెలుగు లోగిళ్లలో ప్రసరిస్తుంది. రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తోంది. ఈ శుభ సమయంలో విచ్చేసిన.. తొలి దివ్య దీపావళికి స్వాగతం.. సుస్వాగతం.. వెలుగుల పండుగ దీపావళి – ప్రజల జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలి ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య, సురక్షితంగాఈ వెలుగుల పండుగను జరుపుకోవాలి. ఈ దీపాల పండుగ ప్రజల జీవితాల్లో సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు, తీసుకురావాలి. వాతావరణ కాలుష్యం పట్ల అప్రమత్తంగా ఉండి పర్యావరణాన్ని రక్షించు కుందాం” అని ఎంపీ ఆకాంక్షించారు.

## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా అయన తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీల్లో భాగంగా ‘దీపం 2.0’ పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాము. తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యం అన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జరుపుకునే ఈ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. పర్యావరణా హితం మనమతం అనే నినాదంతో జిల్లా ప్రజలు కాలుష్య రహిత టపాసులతో పండుకొని జరుపుకోవాలని సూచించారు. చీకట్లను చిదిమి వెలుగులను ప్రసాదించే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు దీపావళి సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి కమిషనర్ ధ్యానచంద్ర. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను సురక్షితంగా, హరిత బాణసంచా కాల్చుకోవాలని, వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని సూచించారు. టపాసులు కాల్చుకునే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ సంతోషకరంగా దీపావళి పండుగను జరుపుకోవాలని బుధవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

# అవనిగడ్డ-కోడూరు రహదారి నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు

### వైసీపీ అభిమాని గౌతమ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే అధ్వానంగా ఉన్న అవనిగడ్డ కోడూరు రహదారి పూర్తి చేస్తామని చెప్పిన కూటమి నాయకులు గెలిచి నాలుగు నెలలు దాటినా ఆ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమాని యువ న్యాయవాది బడే గౌతం తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఏ వన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారి నిర్మాణం చేపట్టలేదని కూటమి నాయకులు అనేక రూపాలలో ఆందోళన చేశారని,కానీ వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రహదారిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టర్ కొంత పనులు చేసినప్పటికీ ఆ పనులు ఆపివేయడంతో ఆ రహదారి యధాస్థితికి చేరుకుందని తెలిపారు దీనితో వాహనాల్లో ప్రయాణం చేయాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని. వాహనాలు ప్రయాణికుల ఆరోగ్యం ఇబ్బందులకు గురవుతుందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ప్రభుత్వం రహదారి నిర్మాణం చేపట్టి కోడూరు దిగువ ప్రాంతాల ప్రజల కష్టాలను తీర్చాలని గౌతమ్ సూచించారు. అదేవిధంగా తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ యూట్యూబ్ ఛానల్స్ లో ప్రచారం చేస్తున్నారని లారెన్స్ బిష్ణయ్ కలిసి చదువుకున్నానని ఆ గ్యాంగ్ స్టార్ల తో తనకు సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారని, అతను ఎవరో కూడా తనకు తెలియదని అటువంటి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి తనపై పోస్టులు పెట్టిన వారి సమాచారం సేకరిస్తున్నట్లు చెప్పారు వారిపై ఫిర్యాదు చేయనున్నట్లు గౌతం చెప్పారు. ఇటీవల పోలీసులు పంచాయతీ వారు తన ఫ్లెక్సీలను తొలగిస్తున్నారని తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పట్టణంలో ఫ్లెక్సీలు పెడితే అవనిగడ్డ సీఐ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఫ్లెక్సీలు తొలగించేందుకు చర్యలు చేపట్టారని దీనిని పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కూటమి నాయకుల ఫ్లెక్సీ లన్ని అవనిగడ్డలో ఇబ్బడి ముబ్బడిగా దర్శనమిస్తున్నప్పటికీ కేవలం నా పుట్టినరోజుకు పెట్టిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడంలో గల కారణాలు ఏంటని ప్రశ్నించారు. అధికార పక్షానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయం ప్రదర్శించటం అదికారులు అందర్నీ సమానంగా చూడాలన్నారు. పాఠశాల పక్కన ఫ్లెక్సీ పెడితే పాఠశాల వారిని విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సీ ఉంటే విద్యుత్ శాఖ వారిపై సిఐ ఒత్తిడి చేయడం పంచాయతీ వారిపై ఒత్తిడి చేసి తన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం అధికారులకు తగదని గౌతమ్ తెలిపారు.

# పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత







**కోడూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికలలో పనిచేసిన వారికే స్థానిక సంస్థలలో ప్రాధాన్యత ఉంటుందని అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కోడూరు మండలం టీడీపీ విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ పరిశీలకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిదులుగా విచ్చేశారు. కోడూరు మండలంలోని పలు ప్రధాన సమస్యలను, పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించే విధంగా చూడాలని పరిశీలకుని స్థానిక పార్టీ నేతలు కోరారు.

ఈ సందర్భంగా గతంలో కంటే టీడీపీ కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసే సభ్యత్వ నమోదు చేయాలని, రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో మన అభ్యర్థి ఆళ్లపాటి రాజేంద్రప్రసాద్ కు మీ యొక్క మద్దతు తెలపాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నరకాసుర వధలో ఎమ్మెల్యే మండలి



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** నరకోత్తారక క్షేత్రం నడకుదురు శ్రీపృద్వీశ్వర క్షేత్రంలో నరక చతుర్ధశిని పురస్కరించుకుని నాటి నరకాసుర సంహారాన్ని నేటి తరానికి తెలియచేసేలా బుధవారం రాత్రి నరకాసుర వధ కార్యక్రమం జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని నరకాసుర వధలో పాల్గొన్నారు. నరకాసురుని పోలిన గడ్డి బొమ్మను తయారుచేయగా, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నిప్పు వెలిగించిన బాణాన్ని నరకాసురుని పైకి వదిలారు. తొలుత బుద్ధప్రసాద్ విజయలక్ష్మి దంపతులు శ్రీపృథ్వీశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. వేదపండితులు కంతంరాజు సాయి దీక్షితులు నేతృత్వంలోని పురోహిత బృందం ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పెద్దలు నాదెళ్ల ప్రభాకరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట నరసయ్య, నిడమానూరి దిలీప్కుమార్, వడ్లమూడి గోపీచంద్, నాదెళ్ల శివరామకృష్ణయ్య, సజ్జా బలరాం, మల్లిపెద్ది తివిక్రమరావు, మాతంగి వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయానికి కానుకలు సమర్పించేందుకు వీలుగా స్కానర్ను ఏర్పాటుచేయగా, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, నడకుదురు శ్రీపృధ్వీశ్వర క్షేత్ర విశిష్టతను చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడే శ్రీకృష్ణునితో కలిసి సత్యభామ నరకాసురుడిని వధించటం జరిగిందనీ, చెడును పారద్రోలటానికి సంకేతంగా భావించాలని తెలిపారు. పాటలీవృక్షాలు ఉన్న క్షేత్రం నడకుదురు మాత్రమేననీ, స్కాంద పురాణంలో క్షేత్ర గొప్పతనం గురించి ప్రస్తావించారన్నారు. శ్రీకృష్ణుడు నడిచిన ఈ ప్రాంతం, చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీపృధ్వీశ్వర దేవాలయం ఎంతో విశిష్టతను సంతరించుకున్నట్లు తెలిపారు.

## రెడ్డిగూడెంలో మండల మహిళా సమైఖ్య సమావేశం

**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండలంలో మండల మహిళా సమైక్య సమావేశం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సభా స్థలంలో జరిగింది. ఈ సమావేశంలో ఏపీఎం బొలగాని రామకృష్ణ మాట్లాడుతూ, వాష్లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి అని, మంచి ఆహారం తీసుకోవాలి అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, ఇంటిలో వచ్చే వ్యర్థాలను తడి చెత్తను, పొడిచేతను వేరువేరు గా డస్టుబిన్ లను ఏర్పాటు చూసుకోవాలి అని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని తెలియజేశారు. అలాగే ఈ సమావేశంలో గ్రమైక్య సంఘాల పనితీరు గురించి మాట్లాడుతూ ప్రతి నెలా రెండుసార్లు వీవో మీటింగ్ లను, ఎస్ హెచ్ జి గ్రూపు మీటింగ్ లను ఏర్పాటు చేయాలని, ఆ మీటింగ్ లొనే వీవోలలో జరిగే ఆర్థిక లావా దేవీలు చదివి వినిపించి, ప్రాజెక్టులో జరిగే కార్యక్రమాల గురించి సభ్యులకు అవగాహణ కలిపించాలని, అర్హత ఉన్న ప్రతి సంఘానికి బ్యాంకు ఋణాలు, స్త్రీనిధి ఋణాలు ఇప్పించాలని సీసీలకు, వీఓఏలకు తెలియజేశారు. అలాగే ఓఎన్డీసీలో భాగంగా ఎస్హెచ్జిలలోని మహిళలు తయారు చేసే ప్రొడక్ట్లను ఆన్లైన్ ద్వారా మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి ఉన్న వారిని గుర్తించి వారి ప్రొడక్ట్ ల వివరాలు ఆన్లైన్ చేసేలా చూడాలని, బ్యాంకు ఋణాలు, స్త్రీనిధి ఋణాలు, ఉన్నతి ఋణాలు, సీఐఎఫ్, వీఆర్ఎఫ్ ఋణాలు అన్ని 100 శాతం రికవరీ జరిగేలా చూడాలని ఏపీఎం రామకృష్ణ అన్నారు. అలాగే స్త్రీనిధి రికవరీ పేటియం మిషన్ ద్వారా జరిపేలా చూడాలి అని, అలా చేయడం వల్ల స్త్రీనిధి రికవరీ లో ఎక్కడ అవకతవకలు జరిగే అవకాశం ఉండదన్నారు. గ్రూపులలో తీసుకున్న బ్యాంకు ఋణాలు, సీఐఎఫ్, వీఆర్ఎఫ్ తదితర ఋణాలు అన్ని సభ్యులు నేరుగా బ్యాంకుకు వెళ్లి బ్యాంకు కౌంటర్లో మాత్రమే చెల్లించి రసీదు తీసుకోవాలని, రాష్ట్రంలో చాలా జిల్లాలలో బీసీ పాయింట్ లలో మోసాలు జరిగి ఎస్హెచ్జి గ్రూపు సభ్యులు చాలాచోట్ల మోసపోవడం జరిగింది. అలాకా కుండా బీసీ పాయింట్ లలో ఎక్కడైనా కట్టించినట్లైతే సంబంధిత వీఓఏ, సీసీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏపీఎం తెలియజేశారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల వీవో ప్రెసిడెంట్ లు, అన్ని గ్రామాల వీఓఏ లు తదితరులు పాల్గొనటం జరిగింది.

# రిటైల్ విస్తరణను వేగవంతం చేసిన అమృతాంజన్

**విజయవాడ, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** హెల్త్‌కేర్, వెల్‌నెస్ రంగంలో విశ్వసనీయమైన సంస్థగా గుర్తింపు పొందిన అమృతాంజన్ హెల్త్ కేర్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమ మొదటి ఫిజికల్ స్టోర్ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్'ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త స్టోర్ కంపెనీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఇది దాని డైరెక్ట్-టు-కన్స్యూమర్ వ్యూహాన్ని బలోపేతం చేయనుంది, ఇది డిజిటల్, ఫిజికల్ రిటైల్‌ను సజావుగా మిళితం చేసే ఇంటిగ్రేటెడ్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది. చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్‌లోని స్టోర్‌లతో సహా 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్' అవుట్‌లెట్‌ల పెరుగుతున్న నెట్‌వర్క్‌లో కొత్తగా ప్రారంభమైన విజయవాడ స్టోర్ చేరింది. ఈ విస్తరణ, భారతదేశం అంతటా వినియోగదారులకు తన నమ్మకమైన శ్రేణి ఉత్పత్తులను తీసుకురావాలనే అమృతాంజన్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది. విజయవాడలోని వినియోగదారులు ఇప్పుడు అమృతాంజన్ హెల్త్‌కేర్ యొక్క విభిన్న ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను కొత్త స్టోర్‌లో నేరుగా పొందవచ్చు, ఇది వ్యూహాత్మకంగా సూర్యారావుపేట, ఏలూరు రోడ్డులో ఏర్పాటు చేయబడినది. ఈ స్టోర్‌లో పెయిన్ బామ్‌లు, స్ప్రేలు, రోల్-ఆన్‌లు, తలనొప్పి, ఒళ్ళు నొప్పులకు ప్యాచ్‌లతో సహా అమృతంజన్ యొక్క ప్రసిద్ధ పెయిన్ మేనేజ్‌మెంట్ ఉత్పత్తుల పూర్తి శ్రేణి ఉంటుంది. అదనంగా, ఈ స్టోర్ జలుబు, ముక్కుదిబ్బడకు సంబంధించి కోల్డ్ రబ్‌లు, నాసల్ ఇన్‌హేలర్‌లు, దగ్గు సిరప్‌లు వంటి రిలీఫ్ శ్రేణి ఉత్పత్తుల పరిష్కారాలను అందిస్తుంది, అలాగే మహిళల పరిశుభ్రత ఉత్పత్తులైన సౌకర్యవంతమైన శానిటరీ నాప్‌కిన్‌లు, మెన్‌స్ట్రువల్ కప్పులు, టాంపాన్‌లు, పీరియడ్స్ పెయిన్ రిలీఫ్ రోల్-ఆన్ కూడా అందిస్తుంది. వినియోగదారులు ఫ్రూట్నిక్, ఎలక్ట్రోం ఎలక్ట్రోలైట్ డ్రింక్ వంటి ఆహ్లాద కరమైన పానీయాలను బహుళ రుచులు, తక్కువ చక్కెర వేరియంట్‌లలో కూడా పొందవచ్చు. అమృతాంజన్ యొక్క ఓమ్ని-ఛానల్ విధానం, విజయవాడలోని వినియోగదారులు తమ ప్రాధాన్య ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్' యొక్క ఇ-కామర్స్ వెబ్‌సైట్ ద్వారా లేదా కొత్త స్టోర్‌లో వ్యక్తిగతంగా కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ సౌలభ్యం వినియోగదారులు తమ ప్రాధాన్యతలకు బాగా సరిపోయే షాపింగ్ అనుభవాన్ని ఎంచుకోవచ్చని నిర్ధారిస్తుంది. ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలో కొత్త స్టోర్‌లను ప్రారంభించడంతో పాటు దాని విస్తరణను కొనసాగించాలని కంపెనీ యోచిస్తోంది, ఇవన్నీ దాని విలువైన కస్టమర్‌లకు షాపింగ్ అనుభవాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉన్నాయి. అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. శంభు ప్రసాద్ ఈ ప్రారంభంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, "విజయవాడలోని ప్రతి ఇంటికి మా ఉత్పత్తులను తక్షణమే అందుబాటులో ఉంచాలనే మా ప్రయత్నాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలను విస్తరించడం కీలక మైలురాయిని సూచిస్తుంది. ఈ కీలకమైన, వ్యూహాత్మకమైన మార్కెట్‌లో మా కార్యకలాపాలను విస్తరించడం ద్వారా, మేము కేవలం దుకాణాన్ని తెరవడం మాత్రమే కాదు, విశ్వసనీయమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల వారస త్వాన్ని మా విలువైన వినియోగదారులకు మరింత చేరువ చేస్తున్నాము. ఈ కొత్త ప్రదేశం, మా కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న ఆరోగ్యం, సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఆధునికతతో సంప్రదాయాన్ని మిళితం చేస్తూ భారతదేశం అంతటా అమృతాంజన్‌ని ఇంటి పేరుగా మార్చాలనే మా లక్ష్యంను ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాంతంలో మా ఎదుగుదల, దక్షిణ భారతదేశం అంతటా మా ఓమ్ని-ఛానల్ కార్యకలాపాలను పెంపొందించడానికి పునాదిగా నిలువనుంది. మరింత విస్తరణ, మెరుగైన కనెక్షన్‌లకు మార్గం సుగమం చేస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ నారాయణన్ రామనాథన్ మాట్లాడుతూ, "విజయవాడ మాకు ముఖ్యమైన మార్కెట్,, ఈ కొత్త స్టోర్ ఆంధ్రప్రదేశ్‌లో మా విస్తరణ వ్యూహంలో కీలక భాగం. మేము అభివృద్ధిని కొనసాగిస్తూనే ఉన్నందున, దేశవ్యాప్తంగా విశ్వసనీయమైన హెల్త్‌కేర్, వెల్‌నెస్ బ్రాండ్‌గా అమృతాంజన్ ఖ్యాతిని విస్తరింప చేయడానికి, ముఖ్యంగా నాణ్యత కోసం పెరుగుతున్న డిమాండ్ ఉన్న టైర్-వన్, టైర్-టూ నగరాల్లో పెంచటానికి మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ కొత్త స్టోర్ అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు ద్వారా మాకు అధిక సంఖ్యలో కనెక్ట్ అవ్వడానికి అనుమతిస్తుంది " అని అన్నారు. అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మణి భగవతీశ్వరన్ మాట్లాడుతూ, "మేము విజయవాడ వంటి కొత్త మార్కెట్‌లలోకి విస్తరిస్తున్నందున, మా లక్ష్యం : ప్రకృతితో మమేకమైన, సైన్స్ మద్దతు కలిగిన, మా వినియోగదారులను మనసులో ఉంచుకుని రూపొందించిన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడం- ఏమీ మారదు. నేటి వినియోగదారులు సమర్థవంతమైన, సరసమైన ఉత్పత్తులకు విలువ ఇస్తారని మేము అర్థం చేసుకున్నాము, ఆ అంచనాలను అందుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము. వారికి నొప్పి నిర్వహణ నుండి హైడ్రేషన్ వరకు సమగ్రమైన పరిష్కారాలను అన్నీ ఒకే చోట అందజేస్తున్నాము" అని అన్నారు.

# సోలార్ విద్యుత్ సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సోలార్ విద్యుత్తు వినియోగానికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు రూపొందించిన పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రభుత్వం అందించే సోలార్ విద్యుత్ సబ్సిడీ అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువ, మధ్య తరగతి నివాస వినియోగదారులకు ప్రయోజనం కలిగేలా గృహాలకు తగిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్స్ ఏర్పాటును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇంటిపై ఏర్పాటు చేసే సోలార్ విద్యుత్తు ప్లాంట్ సామర్థ్యాన్ని బట్టి వినియోగదారులకు రూ.30వేల నుంచి రూ.78 వేల వరకు ప్రభుత్వం ద్వారా రాయితీ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఉయ్యూరు డివిజన్ ఈఈ డీ.కృష్ణనాయక్, అవనిగడ్డ డీఈఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏవో వెంకటేశ్వరరావు, ఏఈఈ ఎస్.వీ.వీ సత్యనారాయణ, జేఈ ప్రసాద్ పాల్గొన్నారు.

# అకాల వర్షంతో బాణాసంచా దుకాణదారులు బెంబేలు





**కంచికచర్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. అకాలంగా కురిసిన భారీ వర్షానికి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన బాణాసంచా దుకాణాలు పూర్తిగా తడిసిపోయాయి.

దీంతో లక్షలాది రూపాయలతో కొనుగోలు ఛేసిన మందుగుండు సామాను తడిచిపోవటంతో వ్యాపారులు బెంబేలెత్తిపోతున్నారు. దుకాణాల ఏర్పాటుకు అధికారులు చూపించిన జుజ్జూరు రోడ్డు లోని స్థలం బురదమయం అయింది. వినియోగదారులు వెళ్లటానికి వీలు లేకుండా చిత్తడి చిత్తడిగా తయారైంది. గత వారం రోజులుగా దుకాణాల లైసెన్సుల కొరకు పనులు మానుకొని తిరిగి తీరా వ్యాపారం చేసుకునే సమయానికి అకాల వర్షం పడటంతో దుకాణదారుల పరిస్థితి దయనీయంగా మారింది. తక్షణమే దుకాణాలకు ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని బాణాసంచా దుకాణాల లైసెన్స్ దారులు అధికారులను వేడుకుంటున్నారు.

## గోద్రెజ్ రాషిన్‌బాన్‌తో మిరప రైతులకు భరోసా




**విజయవాడ, మేజర్ న్యూస్ :** మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున, మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీల కమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూత సమయం అంటే రాషిన్ బాన్ సమయమని జీఏవీఎల్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె. రాజవేలు పేర్కొన్నారు. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్‌బాన్ ఉపయోగించినప్పుడు, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒకసారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ (హాప్పర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేక రకాల కీటకాలను నాశనం చేస్తుంది. శాస్త్రీయ విధానాన్ని అవలంబించడం ద్వారా గ్రాసియాతో ప్రారంభించి, రాషీన్‌బాన్ తో నాటిన 45-75 రోజుల యొక్క క్లిష్టమైన దశలో మిరప పంట పువ్వులను రక్షించడం ద్వారా మిరప రైతులు ఆరోగ్యకరమైన, చీడపీడలు లేని పంటలు, మెరుగైన దిగుబడులు, ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చు" అని రాజవేలు తెలిపారు.

## అలసత్వం వహించొద్దు

### సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు . బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 43వ డివిజన్లో ఊర్మిళ నగర్, కబేళ పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం గమనించి పారిశుద్ధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించరాదాని, పారిశుధ్య కార్మికులు నిత్యం వారి పనులు వారు సంపూర్తిగా చేయాలని. అధికారులు వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. శాఖధిపతులందరూ ముఖ్యంగా ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజా ఆరోగ్యం అధికారులు ప్రతిరోజు సంయుక్తంగా పర్యవేక్షించాలన్నారు. అలాగే సచివాలయం పరిధిలో కూడా సచివాలయం ప్రణాళిక, ఎమినిటీస్, శానిటరీ సెక్రటరీలు సంయుక్తంగా పర్యటనలు చేసి ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీ.వి.జీ.ఎస్.వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎమినిటీస్, శానిటరీ, ప్లానింగ్, సెక్రటరీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కంచికచర్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** మండలంలోని పరిటాల సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన బల్ల హరీష్ ద్విచక్ర వాహనం పై వస్తుండగా జారి పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హరీష్ సంఘటనాకాలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి శవ పంచనామా నిమిత్తం పోలీసువారు తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రీసర్వే భూసమస్యలు పరిష్కారం



**గంపలగూడెం మేజర్ న్యూస్ :** దీర్ఘకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారం కోసం రీ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు గంపలగూడెం తహసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి అన్నారు. మండలంలోని నెమలి గ్రామంలో బుధవారం జరిగిన రీసర్వే భూములకు సంబంధించిన పరిష్కారం కోసం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన రీసర్వేలో గుర్తించిన లోపాలను సవరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసభల్లో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి, మూడు నెలల్లోగా సవరణ చేస్తామని పేర్కొన్నారు. అనంతరం నెమలి గ్రామ సచివాలయాన్ని రాజకుమారి తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బంది వివరాలను అడిగి, వారి పనితీరును పరిశీలించారు. ఆయా పనుల నిమిత్తం గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు రైతులకు సంబంధించిన 28 అర్జీలు స్వీకరించారు. సంబంధిత గ్రామాల వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.



## టీడీపీ సభ్యత్వ నమోదుని విజయవంతం చేయండి

**కోదూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు కార్యకర్తలు విజయ వంతం చేయాలని కోదూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జరుగువానిపాలెం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సంరక్షణ కోసం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అవకాశాన్ని కార్యకర్తలు100 రూపాయలు చెల్లించి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా, పిల్లల చదువుకు ఆర్థిక సహాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధిఅవకాశాలు వంటి ప్రయోజనాలు పొందాలని కోరారు.

## లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**నందిగామ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ :** 33 బాధిత కుటుంబాలు రూ. 18 లక్షల పైచిలుకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం బుధవారం నాడు లబ్ధి దారులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెక్కులు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందించారు. మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యా యి. దీనికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం నందిగామ పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదూరులో 8 బాణా సంచ దుకాణాలు ఏర్పాటు



**కోదూరు, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ పరిధిలోని సంత మార్కెట్ ప్రాంగణంలో దీపావళి పండుగను పురస్కరించుకొని 8 టపాసుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కోదూరు మండలం తాసిల్దార్ బి.శ్రీను నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు కోదూరు మండలం వ్యాప్తంగా అనుమతించిన టపాసులు విక్రయ కేంద్రాలలో తప్ప ఎక్కడ అమ్మకాలు కొనుగోలు జరగకూడదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులకు ప్రశాంత జీవితం



**పామర్రు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులు పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితాన్ని గడపగలుగుతారని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడి ముక్కల ఎండిఓగా పనిచేస్తున్న విఠల్ పాల్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా విధులలో చేరిన ఆయన అంచలంచెలుగా సమర్థవంతంగా పనిచేస్తూ ఎండిఓ స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఎండిఓగా ఒక మండల స్థాయిలో ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అందే విధంగా కృషి చేసిన విఠల్ పాల్ అభినందనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండిఓ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు, మండలంలోని పంచాయతీల సిబ్బంది, కార్యదర్శులు, తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్సిపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొని పదవి విరమణ చేస్తున్న ఎండిఓ విఠల్ పాల్ ను అభినందించారు.

# తక్కువ వ్యయంతో విద్యుత్తు వాహనాలు ఎక్కువ మైలేజ్ వచ్చే అవకాశం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునే విధానంలో లోటుపాట్లపై లోతుగా అధ్యాయనం చేసి ఆటో వాలాలకు ఎంతవరకు ప్రయోజనకరము పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.డీజిల్ ఆటోలను ఈ వి వాహనాలుగా కన్వర్ట్ చేయడానికి అయ్యే వ్యయం వ్యయం, ప్రయోజనాలు తదితర అంశాలపై చెన్నై నుండి వచ్చిన కంపెనీ ప్రతినిధులు బుధవారం కలెక్టరేట్లో వారి ఆటోలను ప్రదర్శించి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ రవాణా అధికారులకు వివరించారు. ప్రస్తుతం పాత ఆటో డీజిల్ వాహనాలను విద్యుత్ వాహనాలుగా కన్వర్ట్ చేయడానికి అయ్యే వ్యయం, ఈ అదనపు వ్యయం బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు రుణాలుగా అందించడం, కన్వర్ట్ అయిన ఈ వి వాహనాలు మైలేజీ ప్రయోజనకరమైనదా, అవసరమైన చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశాలు తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. సాధారణంగా విద్యుత్తు వాహనాలు వల్ల తక్కువ వ్యయంతో ఎక్కువ మైలేజ్ వచ్చే అవకాశం ఉందని, విధానం సక్సెస్ అయితే ఆటోవాలాలకు తగిన అవగాహన కల్పించడం ద్వారా వారి జీవనోపాధి మెరుగు పరచడానికి వీలవుతుందన్నారు.జిల్లా రవాణా అధికారి జి మనీషా, మోటార్ వాహన ఇన్స్పెక్టర్లు టివిఎన్ సుబ్బారావు, సిద్ధిక్, బి ఎస్ ఎస్ నాయక్, సోనీ ప్రియా, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓట్లు నమోదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం కానూరు గ్రామ పంచాయితీలో కృష్ణజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోపు సత్యనారాయణ కానూరు గ్రామపంచాయితీలో ఉన్న 50 మంది పట్టభద్రుల యొక్క వారి ఇంటికి వెళ్లి పట్టభద్రుల ఓటుని నమోదు చేశారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ 2021 జూన్ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై వారందరూ ఎంఎల్ సీ ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులు అని తెలియచేసారు, ఓటు నమోదు ప్రక్రియ నవంబర్ 6వ తారీకు కొనసాగుతుందని చెప్పారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. పాత ఓటర్ల జాబితా రద్దు అవుతుంది. ఎప్పటికప్పుడు కొత్త జాబితాతోనే ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహిస్తారు అని తెలియచేసారు.

## పవిత్రోత్సవాల్లో భాగంగా మహా పూర్ణాహుతి



**నందిగామ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ :** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ఈవో ఫణికుమార్ పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు దివి రత్నమాచార్యులు ధన్వంతరి ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అర్చనలు మూలమంత్ర హోమాధికతులు మహా పూర్ణాహుతి పూజలు కన్నుల పండుగ జరిగాయి, వైఖానస సాంప్రదాయ పద్ధతిలో సీతారామ చంద్రమూర్తి దివ్య శాంతి కళ్యాణం కన్నుల పండుగల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా షాపులను పరిశీలించిన అధికారులు



**నందిగామ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణంలో ఏర్పాటు చేసిన బాణా సంచా షాపులను ఎమ్మార్వో సురేష్ బాబు, సీఐ వైవిఎల్ నాయుడు పరిశీలించారు. షాపు నిర్వాహకులతో మాట్లాడుతూ షాపు నిర్వాహకులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, షాపులు వద్ద అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి షాపు వద్ద ఫైర్ మిషన్, వాటరుతో డ్రామ్,ఇసుక తప్పని సరిగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అమ్మకాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఫైర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## హాకీ క్లబ్ అధ్యక్షునిగా శ్రీనివాస్

**పామర్రు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గంలోని పమిడి ముక్కల హాకీ క్లబ్ నూతన అధ్యక్షునిగా చెక్కా ఆంజనేయులు ఎంపికయ్యారు. పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉమ్మడి కృష్ణ జిల్లా హాకీ సెలక్షన్స్లో పాల్గొనేందుకు విచ్చేసిన కృష్ణా జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు సన్నిధి నాగసాయి శ్రీనివాస్, కార్యదర్శి హరికృష్ణ లు ఈ సందర్భంగా నూతన ఎంపికను చేపట్టారు. కార్యదర్శిగా ఇవటూరి సురేష్ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విఠల్ పాల్, ఎస్సై బి.శ్రీను, పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ అధ్యాపకుడు వెంకట నారాయణ పాల్గొని నూతన అధ్యక్ష కార్యదర్శులను అభినందించి సత్కరించారు.

## ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పేదలకు, గృహనిర్మాణదారులకు మండలంలో ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు కోరారు. చల్లపల్లి తహసీల్దార్ డి. వనజాక్షిని బుధవారం కలిసిన ఆయన చల్లపల్లి మండలంలో ఇసుక లభ్యతపై చర్చించారు. వెలివోలులో ఇసుక రీచన్ను ప్రారంభించి ఉచిత ఇసుకను సక్రమంగా ప్రజలకు అందేలా చూడాలన్నారు. గతంలో వెలివోలు పరిధిలో క్వారీ నిర్వహించటంతో ఎంతోమంది కూలీలకు ఉపాధి దొరికిందని, ప్రజలకు ఇసుక లోడింగ్, రవాణా ఖర్చులతో తక్కువ ధరకే ఇసుక లభించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం దృష్టికి సైతం ఇసుక రీచ్ అంశాన్ని తీసుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, పార్టీనేతలు రావి చిట్టి, పరుచూరి సురేష్, కైతేపల్లి శ్రీనివాసరావు, రాజులపాటి జగదీష్ తదితరులు ఉన్నారు.

## మూడు వేల మందికి అన్నసంతర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాస శివరాత్రి పురస్కరించుకొని స్థానిక శివాలయంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. బుధవారం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 3 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి వేకువజామునే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయక భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వందరోజుల ప్రణాళిక లక్ష్యాలు సాధించాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ శాఖలలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వందరోజుల ప్రణాళిక లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు 100 రోజుల ప్రణాళిక రూపొందించి అమలు చేయడంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. చెత్త నుండి సంపద కేంద్రాలు పటిష్టవంతంగా అమలులోకి తేవడానికి అప్రోచ్ రోడ్లు, వాటర్ విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు, చిన్నచిన్న రిపేర్లు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలకు సంబంధించి నూరు శాతం విద్యార్థులు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఫామ్ పాండ్స్, హార్టికల్చర్ ప్లాంటేషన్, ఉపాధి హామీలో రోడ్లు పనులు పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు సంబంధించి త్వరగా బిల్స్ అప్లోడ్ చేస్తే డబ్బులు త్వరగా వస్తాయని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ షాపులు నిబంధనల మేరకు భర్తీ చేయాలన్నారు. ఐసిడిఎస్ లో అవేర్నెస్ కార్యక్రమాలు పూర్తి చేయాలని, 148 అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు కల్పనకు నిధులు విడుదల కాగా పనులు సత్వరమే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీలలో వసూలు చేస్తున్న ఆస్తి పన్నులో మూడు శాతం స్పోర్ట్స్ సెస్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఖాతాకు జమ చేయడం గురించి కలెక్టర్ ఆరా తీశారు. నెక్స్ట్ మీటింగ్ నాటికి నూరు శాతం ప్రగతి సాధించాలన్నారు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసే శిలాఫలకాల్లో ప్రోటోకాల్ అమలు చేయాలని అన్నారు అనంతరం కలెక్టర్ వరదలకు సంబంధించి పంట నష్టాలపై సమీక్షిస్తూ జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విషయంలో కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో మొదటి విడత 37,765 మంది రైతులకు 56.70 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ, రెండో విడత 2294 మంది రైతులకు 3.21 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బందరు ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు కే స్వాతి, షారోన్, జి బాలసుబ్రహ్మణ్యం, డిఎస్ఓ వి పార్వతి, డిపిఓ జే.అరుణ, డ్వామా పిడి శివప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జెడ్పిసిఈఓ కన్నమనాయుడు, ఐసిడిఎస్ పిడిఎస్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జెఆర్సీ కళాశాలలో బుధవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్డీఏ ఉపాధి కల్పన శాఖ, సిడాప్ లు సంయుక్తంగా ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళాతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని అది కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని గుర్తుచేశారు. జాబ్ మేళాలో పాల్గొన్న కొంతమందికి ఉద్యోగ అవకాశాలు రాకపోయినా నిరుత్సాహ పడకుండా తిరిగి ప్రయత్నించాలని సూచించారు. జీవితంలో మనిషికి సక్సెస్ అనేది కేవలం కామా మాత్రమేనని పులిస్టాప్ అనేది లేనేలేదన్నారు. అదే విధంగా చంద్రబాబు సహాయ సహకారాలతో జగ్గయ్యపేట నియోజకవర్గ యువత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, వారి స్టాఫ్ పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానం అమలుకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఆయన జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రీచ్ ల్లో ఇసుక తవ్వకాలకు ఎట్టి పరిస్థితుల్లో జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి వీలులేదని, కేవలం మనుషులతో (మాన్యువల్) తవ్వకాలు చేపట్టే విధంగా చూడాలన్నారు. ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించిన వారి యంత్రాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాన్యువల్ పద్ధతిలో ఇసుక తవ్వకాలకు స్థానికులకే అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు. నది కట్టకు ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు కట్ట నుంచి రెండు వందల మీటర్ల అవతల తవ్వకాలు జరిగే విధంగా చూడాలని, ఇందుకు గ్రామ మండల సర్వేయర్ల సహాయంతో స్థానిక తహసిల్దార్లు ఇసుక తవ్వకాల ప్రాంతాలలో మార్కింగు చేయాలన్నారు. అదేవిధంగా ఒకే ప్రాంతంలో అదే పనిగా నిరంతరంగా ఇసుక తవ్వి భారీ గుంటలు ఏర్పడటానికి అవకాశం లేకుండా చూడాలని సూచించారు. అవసరం మేరకే ఇసుకను తీసుకెళ్లాలని, అలాకాకుండా వ్యాపార ధోరణితో ట్రాక్టర్లతో ఎక్కడైనా ఇసుకను నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు ఆర్డీవో, ఎంపిడిఓలతో కూడిన డివిజన్, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి సత్యనారాయణ, మచిలీపట్నం, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, బీఎస్ హేలా షారోన్, మైన్స్ ఏడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ గంగయ్య, డిపిఓ జె అరుణ, డ్వామా పీడీ శివప్రసాద్, భూగర్భ జల, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శానిటరీ సూపర్వైజర్ పదవీ విరమణ

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థలు సానిటరీ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న కే. రాఘవ నవ కిషోర్కి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని సమావేశపు హాల్లో పదవి విరమణ వేడుకలను ప్రజారోగ్య విభాగం నిర్వహించారు. అక్టోబర్ 31, 2024 సెలవు దినము కావున అక్టోబర్ 30, 2024 న సీఎంహెచ్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ అతిథిగా సభను నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు. ఈ సభలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి ఎస్ సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్య నాయక్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఏపీఎంఈఎస్ఏ సెక్రటరీ, హెల్త్ సెక్షన్స్ సంబంధించిన మినిస్ట్రీస్ స్టాప్ సూపరింటెండెంట్, మేస్త్రీలు సెక్రటరీలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొని వీడ్కోలు పలికారు.

## తాగి బండి తోలితే కఠిన చర్యలు



**కంచికచర్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** మద్యం తాగి వాహనం తోలితే చర్యలు తప్పవని ఎస్ఐ రాజు హెచ్చరించారు మంగళవారం రాత్రి కంచికచర్లలో ఎస్ఐ సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవడమేనని అన్నారు. ఇలా జరిగిన రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు వీధిన పడతాయని హితవు పలికారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే జరుగుతాయని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్క వాహనదారుడు ఈ విషయం దృష్టిలో పెట్టుకొని మసులుకోవాలని సూచించారు.

## ప్రాణ సంకటంగా జుజ్జూరు రోడ్డు ప్రయాణం

### వర్షానికి రోడ్డు జలమయం



**కంచికచర్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుముల మెరుపులతో కూడిన అకాల వర్షం కురవడం వలన జుజ్జూరు రోడ్డు జలమయమైంది. ఈ రోడ్లో గుంతలు ఏర్పడి వర్షపు నీరు మోకాల్లోతు నిలవడం వల్ల ప్రయాణం ప్రాణ సంఘటనగా మారింది. ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. జుజ్జూరు రోడ్డులో ప్రయాణం అంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవలసి వస్తుందని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, నాయకులు ఇకనైనా ఈ రోడ్డును త్వరగా బాగు చేయాలని ప్రయాణికుల బాధలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. వీలైతే మరమ్మత్తులు చేయండి కుదిరితే కొత్త రోడ్డు పోయండి దయచేసి జుజ్జూరోడ్డు ఉందని గుర్తించండి అంటూ ప్రజలు, ప్రయాణికులు మొరపెట్టుకుంటున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న 'ఏకత్వ'









**విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన ఉపాధ్యాయులు**

**విద్య, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఏకత్వ పాఠశాల**

**ఆరోగ్య విద్య, ఆటపాటలకు పెద్ద పీట**

**సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయంగా**

**నియోజకవర్గంలో అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజాదారణ పొందిన పాఠశాల**

**నందిగామ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్:** నందిగామ నియోజకవర్గం లోని చైతన్య విద్యాసంస్థలతో ప్రజలలో సుస్థిర స్థానాన్ని పొందిన అమరనేని రమేష్ బాబు నియోజకవర్గంలో కంచికచర్ల, వీరులపాడు మండలం ఏరియాలోని గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ పాఠశాలలో విద్యని అందుకోలేని ఎంతోమంది మధ్యతరగతి వారికి అతి తక్కువ ఫీజులతోనే కార్పొరేట్ విద్యను అందించాలని ఉద్దేశంతో 2023-2024 విద్యాసంవత్సరం నుండి వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో ఏకత్వ సీబీఎస్సీ పాఠశాల ప్రారంభించారు. నర్సరీ నుండి 8వ తరగతి వరకు అత్యంత నాణ్యతతో కూడిన ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యను అందిస్తుతున్నారు. దీనిలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధనచేసే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ విద్యను అందిస్తున్నారు.పాఠశాలను ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ఎక్కువమంది ప్రజాదరణ పొందిన పాఠశాలగా ఏకత్వ పాఠశాల గుర్తింపు తెచ్చుకోవడం విశేషం. ఈ సెమీ రూరల్ ఏరియాలో అంతర్జాతీయ ప్రమాణాలతో అతి తక్కువ ఫీజుతో విద్యను అందించాలని అమెరికా దేశంలో డాక్టరేట్, మాస్టర్ డిగ్రీ పట్టా పొంది లక్షర రూపాయిల ఉద్యోగాన్ని కూడా తృణప్రాయంగా వదిలేసి తండ్రి బాటలో నడవాలని రమేష్ బాబు తనయుడు, కోడలు డాక్టర్ మనోజ్, సింధూర అమరనేని సెమీ రూరల్ విద్యార్థులను ఉత్తమపౌరులుగా జాతికి అంకితం చేయాలనే ఉద్దేశంతో పాఠశాలకు డైరెక్టర్గా వ్యవహరిస్తూన్నారు. అమరనేని మనోజ్ నేతృత్వంలో రాష్ట్రంలోనే ఎంతో అనుభవజ్ఞులైన అంతర్జాతీయ పాఠశాలలకు సలహాదారులుగా వ్యవహరిస్తున్న అడపా నాగ సూర్యవతి ని, విద్యారంగంలో అపారమైన అనుభవం కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పాఠశాలలో నియమించి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నారు. నియోజకవర్గంలో ఎంతోమందికి ఏకత్వ పాఠశాల ఆదర్శంగా నిలిచి చక్కటి ప్రజాదారణ పొందుతూ ముందడుగు వేస్తుంది.పాఠశాల ప్రారంభించిన ఆరు నెలలలోనే అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతూ ఎంతోమంది తల్లిదండ్రుల మనలను పొందుతున్నారు.పాఠశాలలో కేవలం చదువు ఒకటే కాదని ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని అన్ని రంగాలలో ఎదిగే విధంగా విద్యను అందిస్తున్న పాఠశాలగా నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పాఠశాల ప్రత్యేకతలు విశాలవంతమైన పాఠశాల తరగతి గదులతో, రెండు వేలకు పైగా పుస్తకాలతో లైబ్రరీ, సుమారు 50 కంప్యూటర్లతో అత్యంత విశాలమైన కంప్యూటర్ ల్యాబ్, మ్యాథమెటిక్స్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్, లాంగ్వేజ్ ల్యాబ్, విశాలవంతమైన క్రీడా మైదానంలో విద్యార్థి విద్యార్థులకు థాయ్ క్వాండో, స్కేటింగ్, యోగ, వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్ వంటి క్రీడాంశాలలో ఎంతో అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థిని విద్యార్థులకు ఆర్ట్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి వాటిలలో కూడా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.



## స్కూల్ గేమ్స్ హాకీ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక

**పామర్రు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అండర్ -17, అండర్ -14 బాల బాలికల ఉమ్మడి కృష్ణాజిల్లా హాకీ జట్ల ఎంపిక జరిగింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ హాకీ సెలక్షన్స్ స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, తోట అజయ్ ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్, శ్రవణం హరికృష్ణ, పమిడిముక్కల హాకీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చెక్క ఆంజనేయులు, ఇవటూరి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వక్కలగడ్డ కేశవ నారాయణ, వ్యాయామ అధ్యాపకుడు ఇ. వెంకటనారాయణ తదితరులు పాల్గొని జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విఠల్ పాల్, ఎస్సై బి. శ్రీను పాల్గొని క్రీడాకారులు ఎంపికను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి అండర్ 17 బాలబాలికల హాకీ పోటీలు నవంబర్ 3,4,5 తేదీల్లో నెల్లూరు జిల్లాలో జరగనున్నాయని, అలాగే అండర్14 రాష్ట్ర పోటీలు విశాఖపట్నం జిల్లా నక్క పల్లిలో జరుగుతాయని వ్యాయామ అద్యాపకుడు వెంకటనారాయణ తెలిపారు.

## జీవన ఎరువులు పోషక లభ్యత పై అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో సమగ్ర పోషక యాజమాన్యం పై సహకార సంఘ ప్రతినిధులకు సర్టిఫికెట్ కోర్సులో భాగంగా 8 వ రోజున నిర్దేశించిన పాఠ్య ప్రణాళికలో సగభాగాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి తెలిపారు. ఈ ప్రణాళిక లో భాగంగా బుధవారం నాడు 30 మంది అభ్యర్థులకు మిడ్ టర్మ్ పరీక్షను కేవికే ప్రాంగణంలో సమన్వయ కర్త ఆద్వర్యం లో కోర్సు ఇన్చార్జి సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి నిర్వహించారు. తదుపరి ఫైనల్ పరీక్షను 15 వ రోజున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కోర్సు ప్రారంభమైన తర్వాత అభ్యసించిన వివిధ అంశాలను గూర్చి జీవన ఎరువులు, పోషకాలు రకాలు, లభ్యత, మట్టి నమూనా, భూసార పరీక్ష తదుపరి అంశాలపైన అభ్యర్థులకు అవగాహన గలిగించి ఈ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు.



## అమ్రితసాయి క్యాంపస్ ప్లేసిమెంట్స్‌లో విద్యార్థుల ఎంపిక

**కంచికచర్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వైజాగ్ కు చెందిన టెక్నో డైన్ ఇన్ఫర్మాటిక్స్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ తెలియ చేసారు. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 23 మంది విద్యార్థులను కంపెనీ తరుపున ట్రైనీ సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్ గా ఎంపిక చేశారు. 4.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక చేసి వారికి నియామక ఉత్తర్వులు అంద చేసారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ, కరెస్పాండంట్ కె రామ మోహన్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## జీవన ఎరువులు పోషక లభ్యతపై అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో సమగ్ర పోషక యాజమాన్యం పై సహకార సంఘ ప్రతినిధులకు సర్టిఫికెట్ కోర్సులో భాగంగా 8 వ రోజున నిర్దేశించిన పాఠ్య ప్రణాళికలో సగభాగాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి తెలిపారు. ఈ ప్రణాళిక లో భాగంగా బుధవారం నాడు 30 మంది అభ్యర్థులకు మిడ్ టర్మ్ పరీక్షను కేవికే ప్రాంగణంలో సమన్వయ కర్త ఆద్వర్యం లో కోర్సు ఇన్చార్జి సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి నిర్వహించారు. తదుపరి ఫైనల్ పరీక్షను 15 వ రోజున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కోర్సు ప్రారంభమైన తర్వాత అభ్యసించిన వివిధ అంశాలను గూర్చి జీవన ఎరువులు, పోషకాలు రకాలు, లభ్యత, మట్టి నమూనా, భూసార పరీక్ష తదుపరి అంశాలపైన అభ్యర్థులకు అవగాహన గలిగించి ఈ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# లైఫియస్ ఫార్మా యొక్క ప్రతిష్టాత్మకమైన పెన్సిలిన్-జి పరిశ్రమ ప్రారంభం







**కాకినాడ, 29 అక్టోబర్,, మేజర్ న్యూస్ :** లైఫియస్ ఫార్మా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఏర్పాటు చేసిన అత్యాధునిక 15,000 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన పెన్-జి తయారీ కేంద్రాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, జగత్ ప్రకాష్ నడ్డా (కేంద్ర రసాయనాలు, ఎరువులు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి), డాక్టర్ మన్సుఖ్ మాండవియా (కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి), అనుప్రియా పటేల్ (కేంద్ర సహాయ మంత్రి రసాయనాలు, ఎరువులు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం శాఖ), ప్రతాప్ రావు జాదవ్ (ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి), సుశ్రీ శోభా కరంద్లాజే (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి) సమక్షంలో దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటిస్తోంది. భారత ప్రభుత్వ ఔషధ తయారీ రంగానికి సంబంధించిన పిఎల్ఐ పథకం ఔషధాల కోసం కీలకమైన ముడి పదార్థాల దేశీయ ఉత్పత్తిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యానికి అనుగుణంగా లైఫియస్ ఫార్మా 2,500 కోట్ల రూపాయల వ్యూహా త్మక పెట్టుబడిని పెట్టింది. ఈ పరిశ్రమ ప్రైవేట్ రంగ భాగస్వామ్యం జాతీయ వృద్ధికి, ఆవిష్కరణలకు, ఆరోగ్య సంరక్షణను పెంపొందించడానికి గణనీ యంగా దోహదపడుతుంది. లైఫియస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎం.వి. రామ కృష్ణ మాట్లాడుతూ, "మా పెన్-జి పరిశ్రమ దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, అత్యవసర ముడి పదార్థాల దిగుమతులను తగ్గించడం లో ఒక ముఖ్యమైన మైలురాయి. భారత ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు మద్దతుగా భారతదేశాన్ని అంతర్జాతీయ ఔషధ తయారీ రంగంలో కేంద్ర బిందువుగా నిలిపే లక్ష్యంలో భాగంగా ఇదో కీలక పరిణామం."

# వాడిగా వేడిగా కౌన్సిల్ సమావేశం





**పెడన మేజర్ న్యూస్ :** మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఏసీ మిషన్, వాటర్ ట్యాంకర్ అదృశ్యంపై కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది కౌన్సిల్ సభ్యులు ఆ రెండు వస్తువులు అదృశ్యం కావడంపై సభ్యులు అధికారులను గట్టిగా నిలదీశారు. వీటి అదృశ్యంపై కమిషనర్ గోపాల్ రావు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందని సభ్యులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గరిక ముక్కు చంద్రబాబు మాట్లాడుతూ ఏసి మిషన్, ట్యాంకర్ అపహరణకు గురి అయినప్పటికీ పట్టించు కోకుండా అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఆ రెండు ఏమైనాయో తెలపాలని అధికారులను నిలదీశారు. ఏసీ మిషన్ ఇప్పుడే కార్యాలయానికి వచ్చినట్లు కమిషనర్ బదులిచ్చారు ఏసీ మిషన్ ను ఎవరు తెచ్చి ఇచ్చారు ఎక్కడినుంచి తెచ్చారో ఇన్నాళ్లు ఎక్కడుందో తెలపాలని చంద్రబాబు కమిషనర్ను ప్రశ్నించారు. ఆ వివరాలను తర్వాత చెబుతానని కమిషనర్ ఇప్పుడే చెప్పాలని చంద్రబాబు పట్టుబట్టారు అదృశ్యం కావడంతో కౌన్సిల్ కు చెడ్డ పేరు వచ్చిందని చంద్రబాబు వాపోయారు. ఏళ్ల తరబడి కనిపించకుండా పోయిన ట్యాంకర్ సంగతేంటని చంద్రబాబు ప్రశ్నించారు ట్యాంకర్ గుడివాడ మెకానిక్ కంపెనీలో ఉందని రిపేరు నిమిత్తంకంపెనీ వారు తొలుత 40వేలు చెల్లించాలని అడి గారని ఆ డబ్బు చెల్లించనందున ఆ ట్యాంకర్ అక్కడే ఉండిపోయిందని కమిషనర్ పేర్కొన్నారు. కాగా ఏసీ మిషన్ల అదృశ్యంపై 12, 21, 8 వార్డుల కౌన్సిలర్లు మట్ట శివ పావని, పిచ్చిక సతీష్,కటకం ప్రసాదులు, అధికారులు నిలదీశారు. ఏసి దొంగిలించబడినందున అందుకు అధికారులే బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు. ఏసీ దొంగ ఎవరు ఈ సమావేశానికి చెప్పాలని వారు డిమాండ్ చేస్తూ, ఏసీ మిషన్ల అపహరణకు గురవటంపై జనసేన కౌన్సిలర్ మట్ట శివ పావని అధికారులను గట్టిగా నిలదీశారు. మున్సిపల్ పాలనపై పలు విమర్శస్త్రాలు గుప్పించారు. అధికారుల బాధ్యతారహిత్యం వల్ల పట్నంలో పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా మారిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆస్తుల సర్వేకు 3000 సర్వేకు సంబంధించి ధ్రువీకరణ సర్టిఫికెట్ జారీకి 1500 ఫీజు నిర్ణయించడం పట్ల కౌన్సిలర్ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు తగ్గించాలని కోరడంతో ప్రభుత్వం నిర్ణయించిన ఈ ఫీజులను తగ్గించడం కుదరదని టిపిఓ విజయ్ కుమారి స్పష్టం చేశారు. అనంతరం ఈ సమావేశంలో అజెండాలోని 17 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ మట్ట రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్,ఆర్ఐ పామర్తి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## వెలవెలబోతున్న బాణాసంచా దుకాణాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏడాది దీపావళి సందడి తక్కువగానే ఉన్నట్లుంది. బుధవారం సాయంత్రం బాణాసంచా దుకాణాలకు వ్యాపారాలు లేక వెలవెలబోతు దర్శనమిస్తున్నాయి. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన బాణాసంచా దుకాణాలకు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం బాగానే దెబ్బ కొట్టినట్లు ఉంది.గురువారం దీపావళి కావడంతో బుధవారం మధ్యాహ్నం వరకు వర్షం పడుతూ బాణాసంచా కొనుగోలు చేసేందుకు ఎవరు ఆసక్తి పంపలేదు గత సంవత్సరం ఎన్నడూ లేని విధంగా 28 షాపులు ఏర్పాటు చేస్తే ఈ సంవత్సరం 20 షాపులు ఏర్పాటు చేసినప్పటికీ వ్యాపారాలు మాత్రం లేకపోవడంతో దుకాణం దారులు నిరాశ చెందుతున్నారు ఈ సంవత్సరం దీపావళికి దుకాణాల ముందు ఎవరు కనిపించడం లేదు. ప్రజల్లో కూడా మార్పు వచ్చినట్లుంది. మందు గుండి సామాగ్రి కొనుగోలు చేసి డబ్బులు కాల్చడం దండగని భావిచారేమో దుకాణాలు మాత్రం బోసిపోయాయి.



## గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని మోదుమూడిలో ఉపాధి నిధులు రూ.ఇరవై లక్షలతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి భూమి పూజ చేశారు. సర్పంచ్ బచ్చు బేబీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంపీడీఓ మరియాదేవి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, బీజేపీ మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎంపీటీసీ కటికల వసంత్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు నజీర్ బాషా, పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బ్రహ్మానందబాబు, ఉపాధి పథకం ఏపీఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి రమాకుమారి, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, కూటమి నాయకులు బచ్చు రఘునాధ్, బండే రాఘవ, బచ్చు శ్రీహరి పాల్గొన్నారు.

# కృష్ణానదిలోకి వెళ్లడానికి దారి చూపించడయ్యా !

### బీసీ కాలనీ వాసుల విన్నపం

### మాకు న్యాయం చేయాలంటూ తహసీల్దార్‌కు అర్జీ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కనీసం చనిపోయిన వారినైనా కృష్ణానదిలో తీసుకెళ్లేందుకు దారి కల్పించాలని కోరుతూ ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ కు బుధవారం అర్జీ సమర్పించారు. పాపవినాశనం గ్రామానికి చెందిన బీసీ కాలనీ వాసులు మాట్లాడుతూ పాపవినాశనం గ్రామంలోని ఎస్సీలకు సంక్షేమ అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు కృష్ణానదిలోని లంక భూములు కేటాయించారు. అయితే ఇటీవల సొసైటీకి చెందిన ఎస్సీలు పాపవినాశనం గ్రామంలోని కృష్ణానదిలోకి ఎవరూ వెళ్లడానికి వీలు లేదంటూ కృష్ణా పుష్కరాలకు రూ.1 లక్షతో నిర్మించిన రోడ్డును ఐదు అడుగుల లోతు, నాలుగు అడుగుల వెడల్పు, 20 మీటర్ల పొడవున జేసీబీ సాయంతో భారీ గండి కొట్టారని వాపోయారు. ఎస్సీలు తప్ప మరే కులస్తులు కృష్ణానదిలోకి వెళ్లడానికి వీలులేదంటూ హుంకుం జారీ చేసినట్లు చెప్పారు. మా కాలనీలో ఎవరైనా చనిపోయినా, శవాన్ని తీసుకెళ్లడానికి గాని, పశువులు, మేకలు, గొర్రెలు, ఇతర మూగజీవాలు కృష్ణానదిలోని నీరు తాగడానికి వెళ్లేందుకు వీలు లేకుండా ప్రధాన రహదారి పై భారీ గండి ఏర్పాటు చేశారన్నారు. అవసరమైతే మీ మీద ఉన్నతాధికారులకు చెప్పి ఇబ్బందులకు గురి చేయడంతో పాటు కేసులు పెట్టిస్తామని, మీకు చేతనైంది చేసుకోండి అంటూ మంగళవారం రాత్రి, బుధవారం సవాలు విసరగా ఏమి చేయాలో తెలియక భయాందోళనకు గురవుతున్నట్లు చెప్పారు. కావునా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి గండి పూడ్పించి తమకు కృష్ణానదిలోకి వెళ్లేందుకు దారి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామయ్య, హరీష్, రాంబాబు, వెంకట్రామయ్య, బాచీ, గోపిరాజు, రాంబాబు, ధనుష్, జీసస్ బాబు, హరివర్మ, చంద్రం, శ్రీను, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

## టిప్పర్ లారీ ఢీకొని ఇద్దరు తాపీ మేస్త్రిలు మృతి







**పామర్రు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ :** పామర్రు జాతీయ రహదారిపై లారీ ఢీకొని ఇద్దరు పాదచారులు మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. జాతీయ రహదారిపై 14 నెంబర్ మైలురాయి వద్ద ఇద్దరు వ్యక్తులు రోడ్డు దాటుతుండగా మచిలీపట్నం నుండి పామర్రు వైపు వస్తున్న టిప్పర్ లారీ అతివేగంగా వచ్చి వారిని ఢీకొనడంతో పాదచారులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే పామర్రు ఎస్సై అవినాష్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఎస్సై అవినాష్ దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతి చెందిన ఇరువురు వ్యక్తులు గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. పామర్రు సమీపంలో ఉన్న రైస్ మిల్లులో తాపీ పని చేసేందుకు వచ్చిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్ (48), రెహమాన్ బేగ్ (38) లుగా వారిని గుర్తించినట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనం అనంతరం రోడ్డు మీదకు వచ్చిన వీరిని అతివేగంగా వచ్చిన టిప్పర్ లారి ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని ఎస్ఐ తెలిపారు.

## మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వద్దు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కళాశాలకు వెళ్ళే దారిలో మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వద్దని కాలేజీ విద్యార్థినిలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం ఎస్.వీ.ఎల్ క్రాంతి కళాశాల విద్యార్థినులు మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు రోడ్డులో తమ కళాశాలకు వెళ్లే దారిలో నూతన మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి సిద్ధమైనట్లు తెలిసిందని, నిత్యం కళాశాలకు వెళ్లే విద్యార్థులకు,బ్యాంకులకు వెళ్లే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది కావున అధికారులు వెంటనే స్పందించి ఈ రహదారి పక్కన మద్యం షాపు ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగించే తమ రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. ఈ మార్గంలో రెండు కళాశాలలు, రెండు బ్యాంకులు ఉన్నాయని, మద్యం వ్యసన పరుల కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి తమ రోడ్డులో ఏర్పాటు చేయబోతున్న మద్యం దుకాణాన్ని వేరొక ప్రాంతానికి తరలించాలని కోరారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థుల దీపావళి సందడి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో బుధవారం సాయంత్రం చిన్నారులు ప్రమిదలు స్విచ్ గుడ వే వెలిగిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మౌని చిన్నారులకు దీపావళి విశిష్టతను వివరిస్తూ, పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచిస్తూ, తమ పేరెంట్స్ దగ్గర ఉండాలని, వేసుకునే దుస్తులు విషయంలోను తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థి విద్యార్థులు పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలుపుకొని టపాసులు వెలిగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# సుధాకర్ ఐడియల్ స్కూల్‌లో దీపావళి సంబరాలు

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్ ఐడియల్ స్కూల్ లో దీపావళి సంబరాలు చిన్నారులతో కలిసి స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ సుధాకరరెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు విద్యార్థులతో కలిసి వేడుకలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి విశిష్టత గురించి తెలియజేయడంతో పాటు, పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలో తెలియజేశారు. తల్లిదండ్రులు చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, టపాసులు కాల్చే టప్పుడు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఖచ్చితంగా తీసుకునేలా చూడాలన్నారు. టపాసుల వలన పర్యావరణానికి కలిగే నష్టాన్ని వారికి వివరించి, వారిలో అవగాహన పెంచాలని కోరారు. చిన్న నాటి నుంచి వారిలో పర్యవరణం పట్ల ఎలా వ్యవహరించాలో పెద్దలుగా మనమే నేర్పించాలన్నారు. ఈ సంబరాలలో ఉపాధ్యాయినులు కనకదుర్గ, సంధ్య, శ్రీదేవి, కనకలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి, అనుష, గాయత్రి, శిరీష పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

మిత్రులందరికి
దీపావళి శుభాకాంక్షలు

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

# జ్యోతి పరబ్రహ్మ స్వరూపం

## ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి

## శ్రీ చైతన్యలో అంబరానంటిన దీపావళి సంబరాలు







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ మానవ జీవన ప్రయాణంలో చీకటిని చక్కటి జ్ఞానంతో తొలగించడం, నరకాసురుని వధ, అజ్ఞానం చెడు, దుఃఖం తొలగితే ప్రసరించే వెలుగు రేఖలే, ప్రతి గుమ్మంలో వెలిగే దివ్వెలు దీపాల వరుసలు దీపావళి నాడు టపాసులు కాల్చడం, జ్ఞానం ఉన్న చోట అజ్ఞానం ఉండదని చాటిచెప్పే పండుగ. అమావాస్య నాడు లక్ష్మిదేవి పుట్టిందని, రాక్షసుడైన నరకుని కృష్ణుడు సత్యభామా సమేతంగా సంహరించిన రోజు, రావణ సంహారం చేసి రాముడు తిరిగి అయోధ్యకి చేరుకొని పట్టాభిషిక్తుడైన రోజు దీపావళి అని తెలిపారు. ఈ రోజు దీపాలు వెలిగించి, జ్యోతి పరబ్రహ్మ స్వరూపంగా మనోవికాసానికి ఆనందానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారన్నారు. ఇంటి లోపల క్రాకర్లను కాల్చవద్దని, బాణాసంచా కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, తల్లిదండ్రుల సమక్షంలోనే కాల్చాలని, ఎల్లప్పుడు బకెట్ నీరు, ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని, పేలని క్రాకర్స్ దగ్గరకు వెళ్ళి పరీక్షించ వద్దన్నారు.. అందరు బారీ టపాసులను కాల్చవద్దు, పర్యా వరణాన్ని కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించ వలసిన బాధ్యత, పరిరక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ. జి.యం.యం మురళి కృష్ణ, ఆర్.ఐ.జె.రాజేష్ బాబు, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకత్వ పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు

**నందిగామ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ :** దీపావళి సంబరాలు అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్ర మాలతో అందరినీ అలరించిన విద్యార్థిని విద్యార్థులు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పబ్లిక్ స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడప నాగ సూర్యవతి బుధవారం తెలిపారు.పురాణ కథనం ప్రకారం.. భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టి పీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేసె విధానాన్ని పాఠశాల ఉపాధ్యాయులు తోలుబొమ్మల ఆటలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... దీపావళి పండుగ పర్వదినాన్ని పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. టపాసులు కాల్చే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు కాటన్ దుస్తులు ధరించడం, పాదరక్షణలు, టపాసులు కాల్చే చోట ఒక బకెట్ తో నీరు, ఒక బకెట్ తో ఇసక వంటి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య సాంబ శివన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







